**రాష్ట్రస్థాయి పోటీలకు ఎగ్జిబిట్స్ ఎంపిక:**

ఆర్మూర్: అక్టోబరు 7 (న్యూస్‌టుడే): జిల్లా సైన్స్ సెంటర్ వారు నిర్వహించిన హైస్కూల్ విద్యార్థులకు యువ శాస్త్రవేత్తల పోటీలో జిల్లాస్థాయికి ఎంపికైన నాలుగు ఎంట్రీలలో ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో రెండు ఎగ్జిబిట్స్ నవంబర్ 1వ తేదీనుంచి 5వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకోసం ఎంపికైనట్లు తెలిపారు. 10వ తరగతి విద్యార్థి ఎం. చందన్‌కుమార్ ప్రదర్శించిన ఇన్ హెరిటెన్స్ ఇండికేటర్ (కలర్ బ్లైండ్‌నెస్), 8వ తరగతి చదువుతున్న షాజియా సీమిన్ ప్రదర్శించిన బ్యాంబూ మ్యాథమాటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియ జేశారు.

**తేదీ: 8-10-1994**

5/94



Closing cermony of Dist. Science fair - 11-12-2001

## విద్యార్థుల ఎంపిక :

ఆర్మూర్, అక్టోబర్ 9 (న్యూస్‌టుడే): నిజామాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల క్రీడలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరచి వివిధ క్రీడలలో విజయం సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయికి ఎంపికైనారని ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. సబ్‌జూనియర్ కబడ్డీ అశ్వక్, అయిసా, జూనియర్ కబడ్డీకి సుమలత, జూనియర్ వాలీబాల్‌కు మొయినొద్దీన్, అథ్లెటిక్స్ రమేశ్‌బాబు, సుమలత, అశ్వక్, అయేషాలు రాష్ట్రస్థాయికి ఎంపికైనారని ఆయన వివరించారు. నిజామాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల క్రీడలలో ఆర్మూర్ జోన్ తరఫున తమ పాఠశాల నుంచి 18 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఖోఖో జూనియర్ బాలికల విభాగంలో ఎ. ప్రియాంక, సుష్మ, వనిత విన్నర్స్‌గా వచ్చారని చెప్పారు. ఖోఖో సబ్‌జూనియర్ బాలికల విభాగంలో సౌమ్య హాస, ఆయేషా, కబడ్డీ సబ్‌జూనియర్ బాలుర విభాగంలో ఎం.ఎ. అశ్వాక్, షమియుల్లా, యూసుఫ్‌ఖాన్, బాస్కెట్‌బాల్ జూనియర్ బాలుర విభాగంలో జైపాల్ రెడ్డి, మోహన్, రవీందర్‌రెడ్డి, మొహినొద్దీన్, సురేష్, బాస్కెట్ బాల్ జూనియర్ బాలికల విభాగంలో ఎ. ప్రియాంక, సుమలత, సువర్ణ, సుష్మ, అయేషా రన్నర్స్‌గా వచ్చారని ఆయన వివరించారు. అథ్లెటిక్స్ విభాగంలో షాట్‌పుట్‌లో ఎం. అశ్వక్ ప్రథమ, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో సుమలత తృతీయ, లాంగ్‌జంప్‌లో అయేషా తృతీయ బహుమతులు సాధించారని తెలిపారు.

**తేదీ: 9-10-1994**

6/94

## తల్లిదండ్రులకు పేరు తెస్తా !!

మొదటి సారి 'వాలీబాల్ ట్రయల్స్' లో పాల్గొని తన ప్రతిభా పాటవాలతో ఏకంగా రాష్ట్రస్థాయికి ఎదిగిన కుమారి రజిత జాతీయస్థాయికి ఎదిగి, తన తల్లి దండ్రులకు పేరు తెస్తానని తెలిపారు.

ఆర్మూర్ నివాసి జయప్రకాశ్ కుమార్తె ఆయన డి. రజిత విజయ్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నారు.

రజిత విజయ్ పబ్లిక్‌స్కూల్ వాలీబాల్ కెప్టెన్‌గా కూడా వ్యవహరించారని, ఈ సంవత్సరం జరిగిన 14 సంవత్సరాల బాలికల గ్రామీణ స్థాయి వాలీబాల్ ట్రయల్స్‌లో పాల్గొని ఏకంగా రాష్ట్రస్థాయికి ఎదగడం గర్వకారణమని ఆ పాఠశాల పి.ఇ.టి సాగర్ తెలిపారు.

**గ్రామానికి పాఠశాలకూ పేరు తెస్తా !!**

తొలిసారి అంతర్ పాఠశాల కబడ్డీ పోటీలో పాల్గొని జాతీయ స్థాయికి ఎదిగి పలువురిని ఆశ్చర్య పరచిన కుమారి సౌమ్య క్రీడారంగంలో మరింత అభివృద్ధి చెంది తన గ్రామానికి, పాఠశాలకు పేరు తెస్తానని పేర్కొన్నారు.

భీంగల్ మండలంలోని చెంగల్ గ్రామానికి చెందిన దశరథ్ రెడ్డి కుమార్తె సౌమ్య స్థానిక విజయ్ పబ్లిక్ స్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఈ ఏడు జరిగిన తాలూకా స్థాయి అంతర్ కబడ్డీ పోటీలో పాల్గొని తమ జట్టు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు దోహదం చేసినట్లు ఆ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

జిల్లానుండి 14 సంవత్సరాలలోపు బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నందిపేట్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభతో జాతీయస్థాయికి ఎంపికయ్యారు.

**తేదీ: 16-11-1994**

7/94

ఈనాడు

## అక్షరాస్యత సాధనలో అడుగుముందుకేస్తున్న అతివలు :

వసుంధర



(న్యూస్‌టుడే): నిజామాబాద్ టౌన్ సమా జాభి వృద్ధికి అక్షరాస్యత అత్యావశ్యకమన్న విషయం అందరికి తెలిసిందే. ఈ సదాశయంతో విద్యావం తులైన కొందరు మహిళలు విద్యా సంస్థలు నెలకొల్పి ఆశయ సాధనకు కృషి సల్పడం అభినందించదగ్గ విషయం. నిజామా బాద్ జిల్లా ఆర్మూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వున్న 'విజయ్ పబ్లిక్' స్కూల్ 'గత పధ్నాలుగు సంవత్సరాలుగా మహిళలే నిర్వ హిస్తూ విశేషఖ్యాతి నార్జించడం విశేషం. 1980లో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ఉత్తమ విద్యాబోధన, మెరుగైన సౌకర్యాలతో విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసల నందుకుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లలో కూడా పాఠశాలలు పనిచేస్తున్నాయి. సంస్థ అభివృద్ధి వెనుక కార్యదర్శి అమృతలత కృషి ఎంతో వుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తే తన లక్ష్య మనే అమృతలత విజయ్ సంస్థల ద్వారా ఎందరికో విద్యాదానం చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యా సంస్థలో పనిచేసే మహిళల సమష్టి కృషి వల్లనే ఈనాడీసంస్థ ఇంత ఎత్తుకి ఎదిగిందంటూ, మూడు నెలలకొక సారి మహిళా సభ్యులంతా సమావేశమై సంస్థ అభివృద్ధికి విధాన నిర్ణయాలు, చర్చలు జరుపుతామని చెప్పారు. త్వరలో వృద్ధుల కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని 'అమృత్ కిరణ్' అనే పక్షపత్రిక ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. విద్యాసంస్థలంటే వ్యాపార దృష్టితో చూడటం సామాన్యమైపోయిందని అంటూ, తమ విద్యా సంస్థల్లో నామమాత్రపు ఫీజు వసూలు చేస్తూ ఆ సొమ్ము సంస్థ అభివృద్ధికే కేటాయిస్తున్నామ న్నారు. విద్యని వ్యాపారంగా భావించే ఈ రోజుల్లో అతి తక్కువ ఫీజులతో ఇన్ని విద్యాసం స్థల్ని కొందరు మహిళలు నిర్వహిం చగలుగుతున్నా రంటే అభినందించదగ్గ విషయం.

**తేదీ: 22-01- 1995**

1/95